# ఆహ్వానం

పర్వత వర్ధనమ్మ పెద్దచదువు చదవలేదుగానీ, రాజకీయాలతో సంబంధం లేదుగానీ, మాగొప్ప బుర్ర మొదట్లో యెవరినైతే తప్పులెన్ని, యీసడించి కొట్టి, గెలిచేసి దూరం చేసుకున్నదో అనునిషినే యింటికితెప్పించి, తననేతికింద పెట్టుకోవాలని ప్లానువేసింది. బేసికల్‌గా లేని మంచితనాన్ని నటించింది. రాకపోకలు సాగించింది అమితృతా యాతృలు తన లాభానికే అయినా, పెద్దమనిషి తరహాగా మాట్లాడుతూ సౌమినిని ఆహ్వానించింది యెలెక్షన్ల ముందు, డబ్బూ గ్లామరూ ప్రజలనాకర్షించే చారిస్మా క్రౌడ్‌పుల్లర్ అంటారు అట్టివారిని, అందర్నీ ఆకట్టుకొనే చాతుర్యం వున్నవారిని తమ పార్టీలో చేరమని అహ్వానిస్తారు చూడండీ అలా ఆహ్వానించింది.

నువ్వక్కడికిరా నన్ను నలుగుదూ దుయ్యబడుతున్నారు, నువే కోడలిని యింటికి తేవద్దని ఆంక్షపెట్టావు మనిషివిలువ తెలుసుకోలేక పోయావు. అని విశాలహృదయం కనబడేట్టు నవ్వింది పర్వతవర్ధని.

అప్పుడేదో సంఘానికి వెరిచి అన్నాగానీ! నాకేమీ తప్పుగాతోచలేదు సుమా, వంటావిడ అన్నీ యెత్తుకు పోతున్నది తినగలిగినంత యిక్కడే తిను, అంటే నన్ను లెక్కచేయదు, చేసిన పదార్థాలలో చాలాభాగం మిగిత్తై అవనీఅపొట్లాలుగట్టి తీసుకుపోతుంది, యింట్లోవున్న వాళ్లుతినద్దా అని మొండి సమాధానమిస్తుంది. ఇంట్లోవున్న పిల్లలు సరేసరి, నాకు అదిలి కావటంలేదు పిన్నా పెద్దా తారతమ్యం పాటించకుండా యెదిరిస్తున్నారు. నువ్వోచ్చి వాళ్లను కంట్రోల్ చేయాలి. ఆ కోడలు వాళ్లమ్మేమో చెప్పాపెట్టాకుండా. అదేదో వ్యాధి చేతురాలా తెచ్చుకుని వరగడుపున సైంధవలవణం నాకరాదా.

చప్పరించరాదే కోడలా? అనిచెప్తున్నా చెవినవేసుకోక-వికార పెడుతున్నదని నాకూతూ నన్ను దెప్పింది, మీరా మినవ సున్నిలో మంచినెయి పోయలేదు, పిండివంట చేసిన నెయ్యి పోసికలిపి వుండలుచేశారు. అబెల్లం యేనాటిదో, తాజాదా? అవుండలు తిన్నాను నాకు అరగలేదు, అని యేడుస్తూ అన్నది నా పెద్దకొడుకేమో ఓర్రి అమాయకుడు, నోట్లో నాలికలేదు. వేలు పెడితే కొరకలేడు వెన్న పెడితేమి మింగలేడు, కొడల్ని దిద్దుకురా లేక పోయాడు, ఆపెళ్లాం పోయినప్పటి నించీ మరీ అసమర్థుడై దీబెలాగా చూస్తూవుంటాడు. నువ్వు రావాలి వాడిని చైతన్య వంతునిగా చేయాలి. నామగడూ విన్నాడుగాదు. యెదురు మేనరిక చేసుకోరాదు, నువ్వు యెన్నిక చేసినమ్మాయి నా కొడుకు అంటుండగానే నామగడు నానోరు మూయించేశాడు. యెలా అంటే నీసెన్నిక చేసినమ్మాయి నీకు అన్న కూతురై కొడలౌతుంది. మీఅన్న నీకు దూరవుబంధువే, వాడే నాకళ్లు పట్టుకుని నీకొడుకును చదివిస్తాను. అని పెద్దలయెదుట ప్రమాణం చేస్తే నీకదంతా చెప్పి నీ అనుమతి మీదే చేశాను. ఇవాళ నోరు పారేస్తున్నావే పిల్లకు పెళ్లిచేసి, అల్లుని చదివించకుండానే చనిపో అని నేనునీకు సలహాయిచ్చానంటావా? అని వురిమాడు నామగడు-

నువ్వు రావాలి నువ్వు బాగాచదువుకున్నావు వాళ్లందరి నోరూ మూయించాలి, నావల్లేమౌతుంది?

నన్నుగన్న తండ్రీ విన్నాడుగాదు. మంచి చెపితే చేదైంది. పిల్లనిచ్చి పిల్లను చేసుకోరాదు అది కుండమార్పు వరాయిగానే చేసుకోవాలి అంటే తండ్రినన్ను ఖాతరుచేయలేదా నాడు, కృష్ణ కవతల సంబంధం పెట్టుకోరాదు ఆచారాలూ,

తిండి వేరౌతాయి నేను మా ఆచారం పాటించాలి అని చేసేదేదో చేసేశాడు_

నువురా నువ్వక్కడికి రావాలి పెదగావుంటెలాభిస్తుందా కలసి వుంటే కలదు సుఖం-

యెవర్నో ఒకర్ని చూసి నీపిల్లలకి మూడుమూళ్లూ మూడు పోగులూ వేయిస్తాము నీ ఒప్పదలే మీదే చెస్తానూ అంతగా అప్పయితే నాకొడుకు ఇలాగో అలాగా తీర్చేస్తారు-యింటి దగ్గర నాపెద్దమనుమరాలికి సంబంధం స్థిరపడింది. ఆచారప్రకారం నిన్ను తేవటానికి మనిషిని వంపిస్తాను. నువురా నీచేతి మీదుగా అన్నిజరగాలి ఆయింటి పెద్దవి నీవే, నీ పెద్దరికం నీవునిలుపుకోవాలి, నువ్వురావాల్సిందే, నువ్వువస్తే నీకోసం నాకొడుకూవస్తాడు నీకోసమేగా మీయింటికి వచ్చేవాడు: నువ్వువచ్చి పని అందుకుంటే నీపైన అజమాయిషీకి నేనుంటాను.

నువ్వురా ఇంట్లో అన్నీ పోతున్నాయి నాకాళ్లువంగటం లేదు లేవలేను. నేనేమన్లేదసలు- మా ఆయనా అనలేదు. కల్పించి చెప్పినమాటలు నమ్మివుంటావు. మాఅబ్బాయి మీనోరెత్తకుండా చేశాడుగా. మీవాళ్లే నీకు మాపై నేరాలు చెప్పారు, మేమేమనలేదని యిప్పటికైనా నీకు నిజంతెలిసివుండాలి పెద్దదానివి చదువుకున్నావు చెప్పాడు మాటలెట్లా నమ్మావు కని కల్ల నిజము తెలుసుకోవాలి అలావనన చదువుతూ, దాసిగారమ్మనీ, ప్రేమతోదాస్యం చేస్తూ మనుషుల నిజయించమనీ ఆహ్వానపత్రిక చేతికందించింది.

రైలు వేశైంది ఆటోవచ్చింది ఆటోలో నిండుగావున్నాది. కంచిపట్టుచీరా, రవిశా, రూపాయంత కుంకుమబొట్టూ పర్వత వర్ధనమ్మ వల్ల ఆటోకి అందమొచ్చింది.

ఆటోల్లి వో యూశ, నిలబడివున్న సౌమినినవ్వుకున్నది,

ఇన్కమ్టాక్స్ యెర్రియర్సనీ చెరిపేయిస్తాము, అప్పులు తీర్చకల్లేకుండాచేస్తాము మాపార్టీ సభ్యురాలివి కావాలి, అని యెన్నికలముందు పేరుబడిన తారాని ఆహ్వానించి నట్టున్న దీవిడ ఆహ్వానం అనుకున్నాది.

కరుణాకరం కాంప్నించివచ్చేప్పటికి; సౌమిని నవ్వుతూ కనించింది, ఇంట్లోపని చేసుకుంటూ తనకన్నీ అమిర్చిపెడుతూ గూడా నవ్వుతున్నది చాలా సంతోషంచాడు కరుణాకరం- హేపీగా ఫీలైనాడు,

సౌమినీ; మాఅమ్మ వచ్చి వెళ్లిందా, వస్తున్నానని రాసింది. అన్నవరం నించియిటువచ్చి వెళ్లిందా, వస్తున్నానని రాసింది. అన్నవరం నించి యిటువచ్చి నిన్ను చూసి, యింటికివెళ్తానని ఫోన్ చేయించింది, అన్నవరం లోగడి నించే ఫోన్ వచ్చింది. జాయింట్ కలెక్టర్ కరుణాకరం దుస్తులు మార్చుకుంటున్నాడు,

వచ్చి వెళ్లారండీ ఆఫీసరుగారూ నాకు యిన్విటేషన్ యిచ్చి ఆహ్వానించి, మరీమరీ చెప్పివెళ్లారు, అన్నది.

యెంతోపొంగిపోయాడు జాయింట్ కలెక్టర్,

నాకుతెలుసు యేదో ఒక నాడు మాఅమ్మ; తనపార

పాటును తెలుసుకుని పశ్చాత్తాప పడి, నిన్ను తానే స్వయంగా ఆహ్వానించటానికి వస్తుందని నిండుకుండగదూ మాఅమ్మ సహజంగా దయాదాక్షిణ్యాలు కలది మా అమ్మ గట్టిగా చెప్పిందా రమ్మని మొహ మింత చేసుకుని బల్లముందు కూర్చిలో భోజనానికి కూచుంటూ అడిగాడు.

ఆ ఆ గట్టిగానే ఆహ్వానించారు బొట్టుపెట్టలేదంతే, నవ్వాపుకుంటూ అన్నది

నేను గూడా రావాలా? నువ్వే వెళ్తావా? చాలాకేసులు పెండింగ్.లో వున్నాయి, ఫైల్సు క్లియర్ చేయమని ఆర్డర్సు వచ్చాయే శలవులేదు లేకపోతే నేను వత్తును. అన్నాడు. పళ్లెంలో పదార్థాలు చూస్తున్నాడు.

హెల్త్ సర్టిపికేట్ తెచ్చుకోవచ్చు. జీతనష్టం మీద శలవు పొందచ్చు. ఇదివరలో అలాచేశారు, ఇదివరలో అలాచేశారు. మీరొక్కరే వెళ్ళవస్తా బాపుంటుంది. చార్జ్ తీసుకోటానికైనా రావచ్చు. నేనురాను, తాను గెలవాలనే పార్టీలీడర్ పిలిచినట్టున్నదా ఆహ్వానం, మీరేపోయి అపార్టీలో చేరితే, మీరూ మీ అమ్మగారూ కౌండ్‌పుల్లర్స్, యిద్దరికీ కావల్సినంత చారిష్మా మీరిద్దరు జతగా వెళ్లి ప్రాపగాండాచేస్తే, మీపార్టీకి మెజారిటీ వసుంది ష్యూర్‌గా. యెలెక్షన్స్ ముగుస్తూనే ప్రభుత్వం యేర్పాటు చేయమని మీరిద్దరికీ ఆహ్వానం వస్తుంది.

నేనా! నష్టజాతకురాల్ని. అడ్మినిస్ట్రేషన్ రానిదాన్ని పోనీ పార్టీకి ఫండ్స్ యిద్దామంటే డబ్బులేని దాన్ని. అన్నిటికన్నా గొప్పలోపం నేను క్రౌడ్‌పుల్లర్నిగాను. చారిస్మాలేదు. మీపార్టీ దెబ్బతినచ్చు.

మీరు లాసాప్ పే మీద శలవు పెట్టి ఆ ఆహ్వానం అందుకుని వెళ్లండి. పార్టీనిగెలిపించండి వడ్డించటం పూర్తిచేసిన సౌమిని యెదుటినించి వెళ్లిపోయింది.

-/•/-